## విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు
జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
మండల రిపోర్టర్లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు:
8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 277 | శుక్రవారం 09-05-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.


## ఆక్రమించుకున్నవారికే హైడ్రా అంటే భయం

### హైడ్రా పీఎస్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ సిటీ, మే8:** మూసీ పరీవాహకాన్ని, చెరువులను ఆక్రమించుకున్న వారికే హైడ్రా అంటే భయం, కోపం ఉంటాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సరైన సమయంలో ఆలోచన చేయక పోవడం, నిర్ణయాలు తీసుకోక పోవడం వల్ల ఢిల్లీ, ముంబై, చెన్నై, కోల్‌కతా వంటి నగరాలు నివాసయోగ్యం కాకుండా పోతున్నాయని.. గుణపాఠం నేర్చుకోకపోతే భవిష్యత్తులో హైదరాబా ద్‌లో అదే పరిస్థితి నెలకొంటుందన్నారు. అందుకే ఎవరెన్ని విమర్శలు చేసినా ఆక్రమణ నియంత్రణ, నిర్మూలన కోసం హైడ్రాను ఏర్పాటు చేశామని స్పష్టంచేశారు. గురువారం బుద్ధభవన్‌లో హైడ్రా పోలీసుస్టేషన్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. 85హైడ్రా ప్రత్యేక వాహనాలు, 37 ద్విచక్ర వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. హైడ్రా వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. నగరంలో మునిసిపల్, విద్యుత్, ఇరిగేషన్, పోలీసు తదితర శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో ఏదైనా సమస్య ఏర్పడితే ముందు ఎవరు వెళ్లాలనే విషయంలో ఇబ్బందులున్నాయని, అందుకే హైడ్రా కు రూపకల్పన చేశామని చెప్పారు.

# పాక్‌కు చావుదెబ్బ

- కరాచీ, ఓమ్రారా పోర్టులపై భారత్ భీకర దాడి..
- రంగంలోకి ఐఎన్‌ఎస్ విక్రాంత్
- దాని వెంట 26 యుద్ధ నౌకలు.. బ్రహ్మోస్ క్షిపణులతో మెరుపుదాడులు?
- పాక్‌కు చెందిన 10-12 నౌకలు ధ్వంసం.. 1971 పునరావృతం?



న్యూఢిల్లీ, మే 8 : గోడ దెబ్బ.. చెంప దెబ్బ.. ఒకేసారి గట్టిగా.. ఘాటుగా తగిలితే! పాకిస్థాన్ పరిస్థితి ఇప్పుడు ఇదే! పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలనే భారత సైన్యం ధ్వంసం చేసింది! పహల్గాం ఉగ్ర దాడికి ప్రతీకారంగానే దాడులు చేశామని స్పష్టం చేసింది! అయినా.. పాకిస్థాన్ కయ్యానికి సై అంది! సమరానికే సిద్ధమంది! యధేచ్ఛగా ఉల్లంఘనలకు పాల్పడుతూ.. మన సైనిక స్థావరాలు, పౌర ఆవాసాలపై గురి పెట్టింది! బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత నుంచే.. భారత్‌లోని 15 నగరాల్లోని సైనిక స్థావరాలపై క్షిపణులు, డ్రోన్లతో దాడికి విఫల యత్నం చేసింది! ఆ దాడులను మన 'సుదర్శన చక్రం' (ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్) తుత్తునియలు చేసింది! ప్రతిగా.. లాహోర్ సహా పాకిస్థాన్‌కు చెందిన తొమ్మిది ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలపై భారత్ భీకర దాడులు చేసింది. దాంతో, మరింత రెచ్చిపోయిన పాకిస్థాన్.. డ్రోన్లు, రాకెట్ల వర్షం కురిపిస్తోంది! భారత్ వాటన్నిటినీ గాల్లోనే అడ్డుకుని ధ్వంసం చేస్తోంది! వెరసి, సరిహద్దు గ్రామాల్లో ఇప్పుడు యుద్ధ వాతావరణం నెలకొంది! దీంతో, అటు పాకిస్థాన్, ఇటు భారత్‌తో అమెరికా సంప్రదింపులు జరిపింది. ఉద్రిక్తతలు తగ్గించుకోవాలని సూచించింది! ఆ చర్చలు విఫలమైన మరు క్షణంలోనే పాకిస్థాన్‌కు చావు దెబ్బ తప్పలేదు! అటు క్వెట్టాను బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ స్వాధీనం చేసుకుంది. దాంతో, అక్కడి నుంచి పాక్ ఆర్మీ పలాయనం చిత్తగిస్తోంది! ఆ వెంటనే.. కరాచీ పోర్టుపై భారత నావికా దళం భీకర దాడి చేసింది! అరేబియా సముద్రంలో ఉన్న ఐఎన్ఎస విక్రాంత్ గ్రూపు నుంచి బ్రహ్మోస్ క్షిపణుల వర్షం కురిపించింది! ఇరు దేశాల మధ్య ఇక.. సమరమే!!

అరేబియా సముద్రంలోని ఐఎఫ్ఎస్ విక్రాంత్ బ్యాటిల్ గ్రూప్ నుంచి బ్రహ్మోస్ క్షిపణుల వర్షం కురిపించింది. ఈ దెబ్బకు పోర్టు మంటల్లో చిక్కుకుంది. అక్కడి 10-12 భారీ నౌకలు ధ్వంసమయ్యాయి. 1971 తర్వాత కరాచీ పోర్టుపై భారత్ దాడి చేయడం ఇదే తొలిసారి. ఈ మేరకు గురు వారం అర్ధరాత్రి దాటిన తర్వాత వార్తా కథనాలు వెలువ డ్డాయి. దీనికి సంబంధించి అటు పాక్, ఇటు భారత సైనిక వర్గాల నుంచి ఎటువంటి ప్రకటన వెలువడలేదు. కానీ, నావికా దళంలోని ఉన్నతస్థాయి వర్గాలను ఉటంకిస్తూ పలు టీవీ చానళ్లు, వెబ్‌సైట్లు కథనాలను ప్రసారం చేశాయి. అలాగే, పాకిస్థాన్‌లోని కీలక నావికా స్థావరాల పైనా భారతీయ నావికా దళం దాడులు చేసినట్లు సమాచా రం. ఓవైపు.. అత్యంత కచ్చితత్వంతో ఉగ్ర స్థావరాలపై దాడులు చేసిన భారతీయ వైమానిక దళం.. ఆ తర్వాత పాకిస్థాన్ రాకెట్, డ్రోన్ దాడులనూ సమర్థంగా అడ్డుకుంటోంది. తాజాగా, భారత నావికా దళం కూడా రంగంలోకి దిగింది. అరేబియా సముద్రంలో ఉన్నఐఎఫ్ఎస్ విక్రాంత్ నుంచి క్షిపణి దాడులకు శ్రీకారం చుట్టింది. పాక్ కీలక నేవీ స్థావరాలపై క్షిపణుల వర్షం కురిపించింది. భారీ విధ్వంసం సృష్టించింది. ఫలితంగా, పాకిస్థాన్ తీర ప్రాంతంలో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. రక్షణ శాఖ వర్గాల కథనం ప్రకారం.. అరేబియా సముద్రంలోఐఎఫ్ఎస్‌విక్రాంత్‌తో పాటు 26 భారతీయ యుద్ధ నౌకలు ఉన్నాయి. గురువారం అర్ధరాత్రి సమయంలో కరాచీ, ఓమ్రారా పోర్టులపె ఐఎఫ్ఎస్ విక్రాంత్ క్షిపణుల వర్షం కురిపించింది. ఆ సమయంలో కరాచీ నగరమంతా ఆకాశంలో నల్లగా పొగ కమ్మేసింది. పోర్టులో పెద్దఎత్తున మంటలు వ్యాపించాయి. పది నుంచి 12 నౌకలు పూర్తిస్థాయిలో ధ్వంసమైనట్లు రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి. కరాచీ పోర్టులోని కీలక ప్రాంతా లు కూడా మంటల్లో అంటుకున్నాయని, దాంతో, స్థానికులు ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నారని వివరించాయి. దాడుల్లో రెండు పోర్టులు తీవ్ర స్థాయిలో ధ్వంసమ య్యాయని, పాకిస్థాన్ రక్షణ సామర్థ్యాన్ని ఇది తీవ్రంగా దెబ్బతీస్తుందని స్థానికవర్గాలు తెలిపాయి. అదే సమయం లో.. ఇదే అదనుగా స్వతంత్ర దేశాన్ని కోరుతున్న బలూచి స్థాన్ లిబరేషన్ ఆర్మీ రంగంలోకి దిగింది. పాకిస్థాన్‌లోని క్వెట్టాపై విరుచుకుపడింది. అక్కడి పాకిస్థాన్ ఆర్మీ స్థావరాలపై బలూచ్ దళాలు వరుస దాడులు చేశాయి. ఈ క్వెట్టా నగరం బలూచిస్థాన్‌కు రాజధాని కూడా కావడం విశేషం. వరుస పేలుళ్లతోపాటు కొద్ది సమ యంపాటు ఇరు వర్గాల మధ్య కాల్పులు కూడా చోటుచేసుకున్నాయి. అనంతరం, క్వెట్టా నగరాన్ని బలూచ్ లిబరేషన్ ఆర్మీ స్వాధీనం చేసుకుంది. ఫలితంగా.. అక్కడి పాక్ ఆర్మీ క్వెట్టా నుంచి పలాయనం చిత్తగిస్తోందని బలూచ్ వర్గాలు తెలిపాయి. ఇదే జరిగితే.. పాకిస్థాన్ మరోసారి మళ్లీ రెండు ముక్కలు అయ్యేందుకు అవకాశం ఉందని తెలుస్తోంది.

# ఉగ్రమూకలకు నూకలు చెల్లినట్లే!

- భారత్‌వైపు కన్నెత్తి చూస్తే.. బతికే అర్హత లేనట్లే
- మా ఆడబిడ్డల నుదుటి సిందూరం తీసినవారికి
- 'ఆపరేషన్ సిందూర్'తో సమాధానం చెబుతాం
- జవాన్లకు స్ఫూర్తినిచ్చేందుకే ర్యాలీ: సీఎం రేవంత్




**హైదరాబాద్, మే 8:** భారతదేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీయాలని చూస్తే సహించే ప్రసక్తేలేదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి, దేశాన్ని దెబ్బకొట్టాలని చూసే వారికి, ఉగ్రమూకలకు నూకలు చెల్లినట్లేనని హెచ్చరించారు. ఉగ్రవాదాన్ని తుదిముట్టించే విషయంలో భారత సైన్యానికి 4కోట్ల తెలంగాణ ప్రజలు అండగా నిలుస్తారని తెలిపారు. గురువారం సాయంత్రం సచివాలయం నుంచి నెక్లెసరోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వరకు సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాను భుజానపెట్టుకొని సీఎం రేవంత్‌రెడ్డి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ గడ్డ నుంచి భారత జవాన్లకు స్ఫూర్తినిచ్చేందుకే ఈ ర్యాలీ నిర్వహించినట్లు చెప్పారు. దేశ భద్రత విషయంలో రాజకీయా లకతీతంగా ప్రజలంతా ఏకమవుతారని తెలిపారు. దేశ ప్రజలు శాంతికాముకుల న్నారు. మా ఆడబిడ్డల నుదుటి సిందూరం తుడిచేయాలనుకునే వారికి ఆపరేషన్ సిందూర్‌తో సమాధానం చెబుతామని హెచ్చరించారు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు దేశ సరిహద్దుల్లోకి చొచ్చుకువచ్చి.. అమాయక ప్రజల్ని పొట్టనపెట్టుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. దేశ భద్రత విషయంలో జెండాలకు, అజెండాలకు అతీతంగా 140 కోట్ల మంది భారతీయులు ఒక్కటవుతారని చెప్పారు. 'పాక్ పాలకులు, ఉగ్రవాదులు సహా ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి దాడులు చేయాలనుకునే వారెవరికైనా ఒక్కటే హెచ్చరిక చేస్తున్నాం. మా దేశం వైపు కన్నెత్తి చూస్తే ఎవ్వరినీ వదలం. ఈ భూమ్మీద మీకు నూకలు చెల్లినట్లే. బతికే అర్హత కోల్పోయినట్లే' అని రేవంత్ హెచ్చరించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి రాజకీయాలు ఉన్నా.. దేశ రక్షణ విషయంలో ప్రభుత్వానికి అండగా ఉంటామని కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జునఖర్గే, రాహుల్‌గాంధీ చెప్పారని గుర్తుచేశారు. గాంధీజీ శాంతి సిద్ధాంతాన్ని పుణికిపుచ్చుకున్న భారతీయులు.. దేశాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ, ప్రపంచదేశాలకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని తెలిపారు. మన ఆడబిడ్డల నుదుటి తిలకం తుడిచేసిన ఉగ్రమూకలకు ఆపరేషన్ సిందూర్ ద్వారా మన వీరజవాన్లు తగిన బుద్ధి చెప్పారన్నారు. ఈ సంఘీభావ ర్యాలీలో ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారులు, ఆర్మీ మాజీ అధికారులు, పోలీసులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గగన్‌యాన్ వ్యోమగామి యుద్ధానికి సిద్ధం

### అజిత్ కృష్ణన్‌ను వెనక్కి పిలిపించిన వాయుసేన



**న్యూఢిల్లీ, మే 8:** ఆపరేష న్ సిందూర్ అనంతరం భా రత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు నెలకొనడంతో గగన్‌యాన్ వ్యోమగామి అజిత్ కృష్ణన్‌ను వాయుసేన తిరిగి తన యూనిట్‌కు పిలిపించింది. దేశ తొలి మానవసహిత అంతరిక్ష యాత్ర గగన్‌యాన్ కోసం ఎంపికైన నలుగురు వైమానిక దళ అధికారుల్లో గ్రూప్ కెప్టెన్ అజిత్ కృష్ణన్ ఒకరు. ఢిల్లీలో జరిగిన గ్లోబల్ స్పేస్ ఎక్స్‌ప్లోరేషన్ కాన్ఫరెన్స్ వద్ద ఆయన గురు వారం మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో తనకు ఐఏఎఫ్ నుంచి పిలుపొచ్చిందని ధ్రువీకరించారు. 2027లో నిర్వహించే గగన్‌యాన్ మిషన్ కోసం అజిత్‌తోపాటు వాయుసేనకు చెందిన అంగద్ ప్రతాప్, శుభాంశు శుక్లా, ప్రశాంత్ బి నాయర్ ఎంపికయ్యారు. 2003లో ఐఏఎఫ్‌లో చేరిన అజిత్‌కు ఎస్‌యూ-30, ఎంకేఐ, మిగ్-29 తదితర యుద్ధ విమానాల్లో దాదాపు 2,900 గంటలు ప్రయాణించిన అనుభవం ఉంది. ప్రస్తుతం ఆయన వాయుసేనలో ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్, టెస్ట్ పైలట్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

# 100 మందిని హతమార్చాం

- పాక్‌లోని ఉగ్రస్థావరాలపై మెరుపు దాడులు.. 9 స్థావరాలపై అత్యంత కచ్చితత్వంతో దాడి చేశాం
- ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోంది.. - పూర్తి వివరాలను ఇప్పుడే వెల్లడించలేం - అఖిలపక్ష సమావేశంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్




**న్యూఢిల్లీ, మే 8:** పాక్‌లోని ఉగ్రస్థావరాలపై జరిపిన క్షిపణి దాడుల్లో 100 మంది దాకా ముష్కరులు హతమయ్యారని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. పాక్, పాక్ ఆక్రమిత కశ్మీరులోని ఉగ్రవాదుల స్థావరాలపై భారత బలగాలు మెరుపు దాడులతో విరుచుకుపడ్డాయని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ పేరిట నిర్వహించిన ఈ దాడుల గురించి వివరించేందుకు గురువారం ఢిల్లీలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. "పాక్, పీవోకేల్లోని తొమ్మిది ఉగ్ర స్థావరాలపై అత్యంత కచ్చితత్వంతో దాడులు నిర్వహించాం. దాదాపు 100మంది ఉగ్రవాదులను మట్టుబెట్టాం. దీనికి సంబంధించిన మరింత సమాచారం అందాల్సి ఉంది. ప్రస్తుతం ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతుందన్న ఈ ఆపరేషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలను ఇప్పుడే వెల్లడించలేం. ఉద్రిక్తతలను పెంచాలన్న ఉద్దేశం మాకు లేదు. కానీ, పాక్ రెచ్చగొట్టే చర్యలకు పాల్పడితే మాత్రం.. వెనక్కి తగ్గేదే లేదు. ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుంది" అని చెప్పారు. అలాగే ప్రధాని మోదీ సందేశాన్ని రాజ్‌నాథ్ చదివి వినిపించారు. "భారతీయులందరూ ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉంది" అని ప్రధాని మోదీ పేర్కొన్నట్లు తెలిపారు. సమావేశం అనంతరం పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు విలేకరులతో మాట్లాడారు. 'ఆపరేషన్ సిందూర్ వివరాలు, ప్రభుత్వ ఉద్దేశాలను రక్షణమంత్రి ప్రతిపక్ష నేతలకు వివరించారు. అయితే, ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో సాంకేతిక అంశాలను వెల్లడించలేదు. ప్రతిపక్షాలు అత్యంత పరిణతితో వ్యవహరించాయి. ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఈ అంశంలో రాజకీయాలకు తావులేదు' అని రిజిజు పేర్కొన్నారు. విపక్ష నేతలు పలు విలువైన సలహాలు, సూచనలు కూడా ఇచ్చారని తెలిపారు. దేశ భద్రత, భారతీయులందరినీ సురక్షితంగా ఉంచడం, ప్రత్యేకించి సరిహద్దు ప్రాంతా ల్లో నెలకొన్న పరిస్థితులపై కొంత ఆందోళన వ్యక్తం చేసినా.. ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారని చెప్పారు. యావత్ దేశం కేంద్రానికి, భద్రతా బలగాలకు అండగా ఉన్నాయన్న సందేశం ఇచ్చారని తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేసిన మన బలగాలకు విపక్ష నేతలు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

### ఐక్యంగా నిలబడతాం: రాహుల్

"ఆపరేషన్ సిందూర్‌పై ప్రతిపక్షాలు ప్రభుత్వానికి అండగా ఉంటాయి. దేశం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకునే చర్యలకు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నాం. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని, కొనసాగుతోందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు" అని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చెప్పారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో తాము కేంద్రానికి అండగా నిలుస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే తెలిపారు. ఇది సున్నితమైన అంశమైనందున, దేశ భద్రత దృష్ట్యా కొన్ని ప్రశ్నలు అడగరాదని రక్షణ మంత్రి చెప్పారన్నారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతున్నందున పూర్తి వివరాలు ఇప్పుడే తెలియజేయలేమని కూడా రాజ్‌నాథ్ చెప్పారని ఖర్గే వివరించారు. పార్లమెంటు ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేయాలని, తద్వారా ప్రపంచానికి స్పష్టమైన సందేశం ఇచ్చినట్లవుతుందని రాహుల్ ప్రభుత్వానికి సూచించారని తెలిపారు. అఖిలపక్ష సమావేశానికి ప్రధాని మోదీ రాకపోవడంపై ఖర్గే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ నుంచి ఖర్గే, రాహుల్ హాజరుకాగా, డీఎంకే, శివసేన, మజ్లిస్, ఎన్సీపీ, ఎస్పీ, ఆప్, సీపీఎం, జేడీయూ, ఎల్జేపీ నేతలు హాజరవగా.. కేంద్ర ప్రభుత్వం తరఫున మంత్రులు అమిత్ షా, నిర్మల, జైశంకర్, జేపీ నడ్డా పాల్గొన్నారు.

## మిస్ వరల్డ్‌కు సర్వం సిద్ధం

- గచ్చిబౌలి స్టేడియంలో అన్ని ఏర్పాట్లు పూర్తి
- రేపటి నుంచి పోటీలు ప్రారంభం
- ఇప్పటిదాకా 109 మంది అందగత్తెల రాక
- సామాన్యులకూ పోటీలు చూసే అవకాశం

**హైదరాబాద్/ గచ్చిబౌలి, మే 8:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న మిస్‌వరల్డ్ పోటీలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పోటీలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు దాదాపుగా పూర్తయినట్లు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. పోటీల్లో పాల్గొనేందుకు ప్రపంచ నలుమూలల నుంచి ఇప్పటికే 109 దేశాలకు చెందిన పోటీదారులు, ప్రతినిధులు, ఆహ్వానితులు హైదరాబాద్‌కు చేరుకున్నారు. మరికొంత మంది మరో రెండు రోజుల్లో వస్తారని మిస్ వరల్డ్ నిర్వాహకులు తెలిపారు. వీరికి తోడు మిస్ వరల్డ్ సంస్థ నుంచి 28 మంది నిర్వహణా ప్రతినిధులు, 17 మంది సహాయకులు వచ్చారు. కాగా, మిస్‌వరల్డ్ పోటీదారులు సుమారు 80 మంది గురువారం గచ్చిబౌలి స్టేడియానికి చేరుకొని రిహార్సల్స్ చేశారు. అందాల భామలు స్టేజ్‌పై తమ నడకలతో, నవ్వులతో, ఆకర్షణీయ కాస్ట్యూమ్స్‌తో రిహార్సల్స్‌తో అలరించారు. హైదరాబాద్ నగర సాంస్కృతిక వైభవాన్ని, వైవిధ్యాన్ని చారిత్రక ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలియజేసే లక్ష్యంతో మిస్ వరల్డ్ పోటీదారులతో మే 13న చార్మినార్ వద్ద హెరిటేజ్ వాక్‌ను నిర్వహించనున్నారు. చార్మినార్‌కు పశ్చిమభాగంలో విస్తరించిన లాడ్‌బజార్‌లో సంప్రదాయ లక్కగాజులు ఇతర కళాత్మక వస్తు సామగ్రిని ఉత్పత్తి చేసి విక్రయించే స్థానిక కళాకారులతో మిస్ వరల్డ్ పోటీదారులు సంభాషించనున్నారు. ఈ హెరిటేజ్ వాక్ కార్యక్రమం సుమారు 150కి పైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం కానుంది. ఈ సందర్భంగా చారిత్రక చార్మినార్ కట్టడం, లాడ్ బజార్ ప్రత్యేకతలను వివరించి వరల్డ్ టూరిస్ట్ డెస్టినేషన్ స్పాట్‌గా ప్రమోట్ చేయనున్నారు.

### ఫాంహౌస్‌లో పడుకొని

## ప్రేలాపనలా?..

### ఏడాదిలో ఆరోగ్యశాఖకు 11,487 కోట్లు వెచ్చించాం: భట్టి

**ఖమ్మం, మే 8:** ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుంటుందని, ఉద్యోగుల డిమాండ్లు, సమస్యలు పరిష్కారానికే అధికారులతో కమిటీ వేశామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో వైద్య, ఆరోగ్యశాఖకు 5,959 కోట్ల కేటాయింపులు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల వైద్యం కోసం ఏడాదిలోనే రూ.11,487కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాధపాలెం మండలం బాలప్పేట సమీపంలో రూ.130 కోట్లతో కొత్తగా నిర్మిస్తున్న ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాల భవనాలకు గురువారం మంత్రులు భట్టి, దామోదర, తమ్మల, పొంగులేటి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. పదేళ్ల పాలనలో ఉద్యోగుల కోసం బీఆర్ఎస్ ఏం చేసిందో చెప్పాలన్నారు. ఫామ్‌హౌస్‌లో పడుకున్న వారు ఇప్పుడు ప్రేలాపనలు చేస్తున్నారని విమర్శించారు. ఆరోగ్యశ్రీకి గత పాలకులు ఏడాదికి రూ.54.12కోట్లు ఖర్చుచేస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పటికే రూ.306కోట్లు ఖర్చు చేసిందన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఎనిమిది మెడికల్ కళాశాలలకు శాశ్వత భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో రూ.450కోట్లతో 90 ట్రామా సెంటర్లు ఏర్పాటు చేయనున్నామని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ప్రకటించారు. ఖమ్మానికి మణిహారంలా ప్రభుత్వ వైద్యకళాశాల ఏర్పాటవుతోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని పేదలకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించే లక్ష్యంతో పనిచేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ అనేక ఆర్థిక ఇబ్బందు లున్నా తమ ప్రభుత్వం మెడికల్, నర్సింగ్ కళాశాలలకు శాశ్వత భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఖమ్మంలో మెడికల్ కళాశాల నిర్మిస్తున్నందున ఇక్కడ నర్సింగ్ కళాశాల మం జూరు చేయాలని కోరారు.

## పెద్దమ్మ తల్లి,ఎల్లమ్మ తల్లి దీవెనలు గ్రామ ప్రజలపై ఉండాలి

### మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి



**యాదాద్రి జిల్లా రామన్నపేట తొవ్వ, మే08:**
పెద్దమ్మ తల్లి ఎల్లమ్మ తల్లి దీవెనలు గ్రామ ప్రజలపై ఉండాలని, గ్రామం సుభిక్షంగా ఉండి పాడిపంటలు పండాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం నాడు మండలంలోని సర్నేనిగూడెం (అంబబావి గూడెంలో)వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ బొడ్రాయి, పెద్దమ్మ తల్లి, శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహాలను ప్రతిష్ఠించారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, వెల్లంకి మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి,బద్దుల రమేష్ యాదవ్, బొక్క మాధవరెడ్డి, ధర్నే రాణి,సాల్వేర్ అశోక్, వేమవరం సుధీర్ బాబు,ఎస్.కె చాంద్, బత్తుల వెంకటేశం, ఎడ్ల నరేందర్ రెడ్డి,ధర్మే భాస్కర్, దామోదర్, మల్లేశం, ఐలయ్య, పిట్ట మహేందర్ రెడ్డి, నోముల లింగస్వామి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆవుల శ్రీధర్ సోదరి ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి :మే 08**
రామన్నపేట మండలం నీర్నెముల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల సోషల్ మీడియా అధ్యక్షులు ఆవుల శ్రీధర్ సోదరి ఎంగేజ్మెంట్ కార్యక్రమం రామన్నపేట పట్టణ కేంద్రంలోని ఎమ్మెస్ గార్డెన్ లో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీపీ నీల దయాకర్, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, మాజీ మండల కోఆప్షన్ మెంబర్ ఎండి అమీర్, జిల్లా నాయకులు బద్దుల రమేష్, నాయకులు జంగిలి నరసింహ, ఆవుల నరేందర్ ,గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లం సతీష్, నాయకులు ముక్కామల సత్తయ్య, శేఖర్ రెడ్డి ,చెల్లమల్ల గోవర్ధన్, ఎండి మోసబ్, సింగన బోయిన దశరథ, గొలుసుల సత్తయ్య, నోముల పెద్ద శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నవతెలంగాణ రిపోర్టర్‌ను పరామర్శించిన నాయకులు






**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి:మే 08**
నవ తెలంగాణ రిపోర్టర్ బూరుగు వెంకటేష్ మాతృమూర్తి బూరుగు లక్ష్మమ్మ ఇటీవల వృద్ధాప్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న సిపిఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ గురువారం మండల కేంద్రంలోని వెంకటేష్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. లక్ష్మమ్మ చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మత్స్య సొసైటీ అధ్యక్షులు కందుల హనుమంతు, సిపిఎం పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు. రామన్నపేట పట్టణ కేంద్రం లోని ప్రముఖ పత్రికా విలేకరి బూరుగు వెంకటేశం మాతృమూర్తి పరమాపదించడం తో, స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకొన్న మల్లికార్జున స్కూల్స్ అధినేత, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మారేపల్లి మల్లారెడ్డి గురువారం వెంకటేష్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులని పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరంఅనారోగ్య కారణాల వల్ల విశ్రాంతి తీసుకుంటున్న రామన్నపేట పట్టణ మాజీ సర్పంచ్, మాజీ ప్రదేశిక సభ్యులు ఆకవరపు మధుబాబు ను మల్లారెడ్డి పరామర్శించి, 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కూనూరు కృష్ణగౌడ్, తదితరులున్నారు.

## నేడు కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కుల పంపిణీ

**యాదాద్రి జిల్లా: వలిగొండ: తొవ్వ ప్రతినిధి: మే 08**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ఈనెల 9న శుక్రవారం మధ్యాహ్నము 2. 30 నిమిషాలకు వలిగొండ రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని వలిగొండ తహసిల్దార్ కే శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులు అందజేస్తారని వారు తెలిపారు.

## ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుండి

# మిల్లులకు వెంటనే తరలించాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**తొవ్వ,కేసముద్రం, మే 08:**
ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు వెంటనే తరలించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం కేసముద్రం మండలంలోని తాళ్లపూస పల్లి కోరుకొండ పల్లి కలవల మహబూబాద్ పట్నం దాన్యం కొనుగోళ్ల కేంద్రాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు వెంటనే తరలించాలని రవాణా చేస్తున్న ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ రవాణా సందర్భాలలో ఎలాంటి జాప్యం లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జిల్లా కలెక్టరేట్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నిత్యం ధాన్యం కొనుగోళ్ల పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తహసిల్దార్ రాగం ఎర్రయ్య, ఆర్ఐ సౌజన్య, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## దేశానికి స్వాతంత్రం. తెచ్చింది తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెసే

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి

**ఘనంగా మండలంలోని బంజర, శ్రీరామగిరి, మునిగల వీడు, రావిరాల గ్రామాల్లో జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం**




**తొవ్వ, నెల్లికుదురు, మే 08**
భారతదేశానికి స్వాతంత్రం తెచ్చింది , తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని బంజర, శ్రీరామగిరి, మునిగేల వీడు, రావిరాల గ్రామాల్లో అఖిల భారత కాంగ్రెస్ ఆదేశాల మేరకు జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు బొమ్మోజు అనిల్, బెల్లి నరసయ్య, ఈసంపల్లి వెంకటేష్, కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ లతో కలిసి మాట్లాడుతూ దేశంలో బిజెపి రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తుందని ప్రజలంతా ఏకమై త్రిప్పి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన 16 నెలలలోనే అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దే అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలంతా కాంగ్రెస్ వైపే ఉండి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అఖండ మెజారిటీతో అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఇందిరమ్మ గృహాలు అర్హులకే అందే విధంగా కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే ఎంపీ సహకారంతో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. గ్రామాల్లో గ్రూపు తగాదాలు మాని సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వల్లబోజు వెంకటేశ్వర్లు, రాచ వెంకట్ రెడ్డి, నల మాస తోతాద్రి గౌడ్, మండల అధికార ప్రతినిధి మట్ట వెంకటరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ మద్దెల సమ్మయ్య, ఎస్సీ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ తూళ్ళ ప్రణయ్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బొల్లెపల్లి సతీష్ గౌడ్, ఎస్ టి సెల్ మండల అధ్యక్షులు గుగులోతు శ్రీనివాస్ నాయక్, తోట యాకయ్య, మాదరి ప్రశాంత్, పెరుమాళ్ళ జగన్ గౌడ్, తదితరులున్నారు.

## ఆరుట్ల గ్రామంలో ప్రభుత్వ పాఠశాల డెవలప్మెంట్ పనులను పరిశీలించిన ఎంపిడివో బాలశంకర్



కార్యక్రమంలో విద్యాకమిటీ పేరెంట్స్ కమిటీ మెంబెర్స్ కంబాలపల్లి భాస్కర్, చిందం శ్రీశైలం గ్రామ సెక్రటరీ వెంకటేష్ సారు జ్యోతి పాల్గొనడం జరిగింది.

## మన పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాల కే పంపుదాం

**పటేల్ చెరువు తండాలో తల్లితండ్రులు**

**విద్యార్థులతో అవగాహనా సదస్సు**



**తొవ్వ, మంచాల. మే 08**
మన మన పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాల కి పంపుదామని ప్రభుత్వ విద్య ఎంతో నాణ్యమైనదనివిద్యాకమిటి సభ్యులు కంబాలపల్లి భాస్కర్ అన్నారు. గురువారం పటేల్ చెరువు తండాలో తల్లితండ్రులు విద్యార్థులతో అవగాహనా సదస్సు ఏర్పాటు చేసి మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను వారి బంగారు భవిష్యత్ అది ప్రభుత్వ బడిలోనే సాధ్యం అవుతుంది అని విద్యాకామిటి సభ్యులు సూచించారు. ఇందుకోసం తెలంగాణ రాష్ట్ర విద్యాకమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి సార్ కోట్ల రూపాయలతో ఆరుట్ల గ్రామమలో నర్సరీ నుండి ఇంటర్మిడియేట్ వరకు ఒక మంచి ఎడ్యుకేషన్ ఇవ్వాలని ఉదేశ్యంతో ఆరుట్ల గ్రామాన్ని దత్తత తీసుకోని తెలంగాణ రాష్ట్రంలోని ఒక రోల్ మోడల్ స్కూల్ గా ప్రయత్నం చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలోచిందం శ్రీశైలం, అనంగాళ్ల దేవరాజు,చీమర్ల కృష్ణ మాజీ సర్పంచ్ రాజు, మేగవత్ బాబురావు లక్ష్మణ్, రఘు తదితరులు పాల్గొన. హైస్కూల్ హెడ్ మాస్టర్ గిరిధర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుప్రియ ప్రైమరి స్కూల్ హెడ్ మాస్టర్ మహేష్ పాల్గొన్నారు.

## సాక్షి ఎడిటర్ ఇంటి పై దాడికి నిరసన

**- ఖండించిన సంఘాలు పార్టీల నాయకులు కుల సంఘాలు**

**పట్టణంలో ర్యాలీ - అంబేద్కర్ సెంటర్లో నిరసన**




**తొవ్వ,మహబూబాబాద్. మే 08**
సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి విజయవాడలో నివాస గృహంపై ఏపీ పోలీసులు చేసిన దాడినీ నిరసిస్తూ మహబూబాబాద్ పట్టణంలో నిరసన ర్యాలీ రాస్తారోకో నిర్వహించారు. జర్నలిస్టు సంఘాల నాయకులు, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, సిపిఐ ఏం ఎల్ డెమోక్రసీ, బిఆర్ఎస్ తో పాటు ఎల్ హెచ్ పి ఎస్, సేవాలాల్ సేన, కెవిపిఎస్, మా అసోసియేషన్, వికలాంగుల నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుంచి ముత్యాలమ్మ సెంటర్ మీదుగా అంబేద్కర్ సెంటర్ కు చేరుకున్నారు. అంబేద్కర్ సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సాక్షి ఎడిటర్ ఇంటిపై ఏపీ పోలీస్ స్టేషన్ దాడులు అమానుషమన్నారు. ఏపీ పోలీసులు కక్షపూరితంగా వ్యవహరిస్తూ పత్రిక స్వేచ్ఛకు భంగం వాటిల్లేలా చేస్తున్నారన్నారు నిజాలని నిర్భయంగా రాసే పత్రికల గొంతు నొక్కి ప్రయత్నం చేస్తే మేధావులు ప్రజాస్వామ్యవాదులు సహించబోరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, వెలుగు శ్రావణ్, బానోతు లింగ్యా నాయక్, మంద శంకర్, సిపిఎం నాయకులు సమ్మెట రాజమౌళి, రామ్మూర్తి, మా అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డుపల్లి ఉపేంద్రం, కాంగ్రెస్ నాయకులు పద్మ ప్రవీణ్ కుమార్, అంజన్, శ్రీను, జన్నారపు విక్రం, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు హెచ్ లింగ్యా, గుజ్జు దేవేందర్, బి ఆర్ ఎస్ నాయకులు మందుల రఘు, ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు గుగులోతు భీమ నాయక్, మంగీలాల్ నాయక్, ధరవత వెంకన్న నాయక్, జర్నలిస్టు సంఘం నాయకులు సిహెచ్ ఉదయ దీర్, పద్మం మహేష్, ఆకుల నవీన్, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, విద్యార్థి సంఘాల నాయకులు సూర్య ప్రకాష్, కే లోత్ సాయికుమార్, ఇరుగు మనోజ్ కుమార్, పాషా, శంకర్,ఫజల్ దాసరి సారయ్య, శివ వర్మ, సాక్షి జర్నలిస్టులు ఈరగాని బిక్షం, అర్రం రమేష్ చందర్, బోనగిరి శ్రీనివాస్ ఇరుకుల కిరణ్ కుమార్ జిల్లెల్ల మూడు మురళీమోహన్ చింతకుంట్ల యాకాంబ్రం, పాల్గొన్నారు



## శోభిత ప్రెగ్నెన్సీపై నెట్టింట జోరుగా ప్రచారాలు..

### క్లారిటీ ఇచ్చిన ముద్దుగుమ్మ

ఇటీవల చాలా మంది సెలబ్రిటీలు పెళ్లిళ్లు చేసుకున్నారు. ఇక వారు పండంటి బిడ్డకు జన్మనివ్వబోతున్నట్టు నెట్టింట తెగ ప్రచారాలు సాగుతున్నాయి. శోభితా ధూళిపాళ్ల, లావణ్య త్రిపాఠిలు ప్రెగ్నెంట్ అంటూ కొన్ని వార్తలు రాగా, ఆ వార్తలని నిజం చేసింది లావణ్య త్రిపాఠి. సోషల్ మీడియా ద్వారా వారు త్వరలో పండంటి బిడ్డకు జన్మనివ్వబోతున్నట్టు తెలియజేశారు. ఇక శోభిత కూడా ప్రెగ్నెంట్ అంటూ ప్రచారాలు సాగుతున్న సమయంలో శోభిత క్లారిటీ ఇచ్చింది. ఇటీవల ముంబైలో జరిగిన %ఔాఎజుా% -2025 సమ్మిట్లో శోభిత ధూళిపాల వదులుగా ఉండే చీర కట్టుకొని కనిపించడంతో ప్రెగ్నెన్సీ రూమర్స్ ఎక్కువయ్యాయి. ఈ క్రమంలో శోభిత ప్రెగ్నెన్సీపై ఆమె టీమ్ స్పందించింది. 'గుడ్ న్యూస్ ' ఒట్టి పుకారు మాత్రమే. శోభిత పర్సనల్ లైఫ్ గురించి వినిపిపస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదంటూ ఆమె టీమ్ తెలియజేసింది. ప్రస్తుతం శోభిత తన వైవాహిక జీవితం ఆస్వాదిస్తుంది, మాతృత్వంపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలియజేసింది. దీంతో గత కొద్ది రోజులుగా వస్తున్న వార్తలకు ఫుల్ స్టాప్ పడింది. ఇక అక్కినేని వారసులు రావడానికి ఇంకాస్త టైమ్ పట్టనుందని అర్థమవుతుంది. గతేడాది డిసెంబర్ లో నాగ చైతన్య, శోభితల వివాహం జరిగింది. పెళ్లి తర్వాత శోభిత సినిమాలకు దూరంగా ఉన్నప్పటికీ.. సోషల్ మీడియా ద్వారా మాత్రం తెగ సందడి చేస్తుంది. పెళ్లి తర్వాత కూడా శోభిత గ్లామర్ లుక్స్ షేర్ చేస్తూనే ఉంది. ఒక్కోసారి కేక పెట్టించే అందాలు చూపిస్తూ మైమరిపింపజేస్తుంది. ఇక నాగ చైతన్య విషయానికి వస్తే.. శోభితని వివాహం చేసుకున్న తర్వాత ఆయన కెరీర్‌లో తండేల్ రూపంలో పెద్ద హిట్ దక్కింది. శోభిత వచ్చిన వేళా విశేషం అని ఇక నుండి చైతూకి అంతా మంచే జరుగుతుందని కొందరు నెటిజన్స్ కామెంట్ చేశారు. ఇక నాగ చైతన్య ప్రస్తుతం విరూపాక్ష ఫేమ్ కార్తీక్ దండు దర్శకత్వంలో ఓ మైథాలాజికల్ థ్రిల్లర్ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా కూడా చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉండనున్నట్టు అర్థమవుతుంది.



## స్విమ్మింగ్ ఫూల్‌లో.. ప్రియా ఆనంద్ జలకాలాట

కోలీవుడ్‌లోని యంగ్ హీరోయిన్లలో ప్రియాఆనంద్ ఒకరు. తెలుగులో రానా లీడర్ సినిమాతో సినిమా అరంగేట్రం చేసిన ఈ చిన్నది ఆ తర్వాత శర్వానంద్ 'కో అంటే కోటి' వంటి మరో నాలుగైదు సినిమాలు చేసి టాలీవుడ్‌లో కనుమరుగైంది. తమిళం, కన్నడలో మాత్రం అడపా దడపా చిత్రాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. ఇటీవల తమిళ ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'సుమో' అనే చిత్రంలో హీరో మిర్చి శివ ప్రియురాలి పాత్రలో మురిపించారు. ప్రముఖ నిర్మాత ఐసరి కె. గణేష్ నిర్మించిన ఈ చిత్రంలో జపాన్‌కు చెందిన సుమో వీరుడు యాషినోరి తషిరో కీలక పాత్రను పోషించడం విశేషం. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద అశించిన ఫలితం ఇవ్వకపోవడంతో అమ్మడికి మరోమారు నిరాశే ఎదురైంది. అయితే సామాజిక మాధ్యమాల్లో నిత్యం యాక్టివ్‌గా ఉండే ప్రియా ఆనంద్ తాజాగా ఈత కొలనులో అందాలను ఆరబోస్తూ కనిపించింది. ఈ వీడియోను తన ఇన్‌స్టాఖాతాలో షేర్ చేయగా, అది కాస్తా తెగ వైరల్ అయింది. ఈ వీడియోను చూసిన ఆమె అభిమానులు.. సో క్యూట్ అంటూ కామెంట్స్ చేస్తూ, షేర్ చేస్తున్నారు.

## స్టేడియంలో ఫ్లడ్‌లైట్స్ సమస్య..

### ఢిల్లీ, పంజాబ్ మ్యాచ్ రద్దు



ధర్మశాల వేదికగా జరుగుతున్న పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్ రద్దయింది స్టేడియంలో అమర్చిన ఫ్లడ్‌లైట్లలో సమస్య కారణంగా ఈ మ్యాచను రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. స్టేడియం ఉన్న ప్రాంతంలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం తలెత్తింది. ధర్మశాల వేదికగా జరుగుతున్న పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్ రద్దయింది స్టేడియంలో అమర్చిన ఫ్లడ్‌లైట్లలో సమస్య కారణంగా ఈ మ్యాచను రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. స్టేడియం ఉన్న ప్రాంతంలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం తలెత్తింది. దీంతో సరఫరా లేక ఫ్లడ్‌లైట్లు ఆగిపోయింది. దీంతో మ్యాచ్‌ను అర్ధంతరంగా ఆపేశారు. దీంతో ప్రేక్షకులకు కలిగిన అసౌకర్యానికి బీసీసీఐ క్షమాపణలు చెప్పింది. టాస్ గెలిచిన పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. దీంతో ఢిల్లీ టీమ్ బౌలింగ్‌కు ప్రారంభించింది. 10 ఓవర్లలో ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి 122 పరుగులు చేసింది. ఓపెనర్లు ప్రియాంశ్ ఆర్య (70), ప్రభ్‌సిమ్రన్ సింగ్ (50 నాటౌట్) అర్ధశతకాలు సాధించారు. ఈ మ్యాచ్ రద్దు కావడంతో ఇరు జట్లకు చెరో పాయింట్ లభిస్తుంది.

### రోహిత్ వారసుడు ఫిక్స్.. సరైనోడ్నే పట్టేశారు

ప్లేయర్లతో పాటు క్రికెట్ లవర్స్ అంతా ఐపీఎల్ హడావుడిలో ఉండగా హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. టెస్ట్ క్రికెట్ నుంచి తప్పుకుంటున్నట్లు అతడు ప్రకటించాడు. త్వరలో వరల్డ్ టెస్ట్ సిరీస్ న్యూ సైకిల్ మొదలుకానున్న నేపథ్యంలో క్యాష్ రిచ్ లీగ్ మధ్యలోనే హిట్‌మ్యాన్ రిటైర్మెంట్ అనౌన్స్‌మెంట్ చేశాడు. దీంతో భారత టెస్ట్ టీమ్‌కు కొత్త సారథి ఎవరనే డిస్కషన్స్ ఊపందుకుంటున్నాయి. కెప్టెన్సీ రేసులో శుబ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, రిషబ్ పంత్ లాంటి కుర్రాళ్లతో పాటు సీనియర్ స్పీడ్‌స్టర్ జస్‌ప్రీత్ బుమ్రా, స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ పేర్లు ఎక్కువగా వినిపిస్తున్నాయి.

## అందుకే అతడు ధోనీ..


### కొత్త ప్లేయర్‌ను ఎలా గౌరవించాడో చూడండి..



ఎంఎస్ ధోనీ అత్యుత్తమ నాయకుడు. స్ఫూర్తినిచ్చే ఆటగాడు. ఎంతో మంది యువ క్రికెటర్లను ప్రోత్సహించి వారి మన్ననలు అందుకుంటున్న కెప్టెన్. విరాట్ కోహ్లీ నుంచి అంబటి రాయుడు వరకు ఎందరో క్రికెటర్లు ధోనీని ఎంతగా అభిమానిస్తారో తెలిసిందే. అంత మంది అభిమానాన్ని చూరగొన్న ధోనీ ప్రవర్తన ఎంత ఉన్నతంగా ఉంటుందో బుధవారం మ్యాచ్ అనంతరం జరిగిన ఓ ఘటన కళ్లకు కట్టినట్టు చూపిస్తోంది. బుధవారం కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో చెన్నై సూపర్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఆ మ్యాచ్‌లో కేకేఆర్‌పై సీఎస్కే గెలుపొందింది. ధోనీ చివరి వరకు క్రీజులో ఉన్నాడు. గెలిచిన అనంతరం డగౌట్‌కు వెళ్తూ కోల్‌కతా ఆటగాళ్లందరితోనూ కరచాలనం చేశాడు. అయితే ఒక ఆటగాడిని మర్చిపోయాడు. ఆ విషయాన్ని ధోనీ మధ్యలో గుర్తించాడు. ధోనీ మర్చిపోయిన ఆ ఆటగాడి పేరు షేక్ సకారియా. అతడో యువ బౌలర్. అతడికి షేక్ హ్యాండ్ ఇవ్వకుండా ధోనీ ముందుకు వెళ్లిపోయాడు. మధ్యలో గుర్తుకురావడంతో వెనక్కి వచ్చి ఆ యువ బౌలర్‌తో చేయి కలిపాడు. అతడి భుజం తట్టి నవ్వుతూ మాట్లాడాడు. దీంతో ఆ యువ క్రికెటర్ ఎంతో ఆనందపడ్డాడు. ఆ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ వీడియో చూసిన అభిమానులు ధోనీ గొప్పతనం గురించి కామెంట్లు చేస్తున్నారు.

## రావల్పిండి క్రికెట్ స్టేడియంపై డ్రోన్ ఎటాక్..

### పీఎస్ఎల్ కొనసాగడం ఇక కష్టమే





పహల్గాంలో అమాయకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాద దాడిపై భారత్ ప్రభుత్వం తనదైన శైలిలో స్పందించింది. మంగళవారం అర్ధరాత్రి పాకిస్తాన్ లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై మిస్సైళ్ల వర్షం కురిపించింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో ఈ మెరుపు దాడులను నిర్వహించింది. దీంతో పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని పలు ఉగ్రవాద శిబిరాలు ధ్వంసమయ్యాయి. పాకిస్తాన్ లోని ఉగ్రవాదులపై భారత్ దాడికి దిగితే.. అందుకు ప్రతీకారంగా పాక్ సైన్యం సరిహద్దు ప్రాంతాల్లోని అమాయక ప్రజలపై తన ప్రతాపం చూపిస్తోంది. పాకిస్తాన్ సైన్యం సరిహద్దు గ్రామాలపై కాల్పులకు తెగబడడంతో పాటు మిస్సైళ్ల దాడి చేస్తోంది. ఆ దాడిని సమర్థవంతంగా ఎదుర్కొంటున్న భారత్ సైన్యం యాంటీ మిసైల్ సిస్టమ్‌తో ఆ క్షిపణులను తిప్పికొడుతోంది. కాగా, పాకిస్తాన్‌లోని రావల్పిండి క్రికెట్ స్టేడియంకు సమీపంలో ఓ డ్రోన్ దాడి జరిగినట్టు వీడియోలు చక్కర్లు కొడుతున్నాయి. పాకిస్తాన్ జర్నలిస్ట్ ఇతిషామ్ ఉల్ హక్ ఆ వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. కాగా, ఈ స్టేడియంలోనే గురువారం రాత్రి పాకిస్తాన్ సూపర్ లీగ్‌లో భాగంగా బాబర్ ఆజాం నేతృత్వంలోని పెషావర్ జల్మీ, డేవిడ్ వార్నర్ సారథ్యంలోని కరాచీ కింగ్స్ మధ్య మ్యాచ్ జరగాల్సి ఉంది.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు
జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
మండల రిపోర్టర్లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు:
8328649322, 9398236146.

తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

శుక్రవారం 9 మే 2025 పేజీలు 2



# ఉద్యాన పంటలకు ప్రోత్సాహకాలు

- కూరగాయల సాగుతో పాటు పలు పంటలకు రాయితీలు ?
- మల్బరీ తోటలపై దృష్టి సారించిన అధికారులు
- సబ్సిడీపై డ్రిప్ మంజూరుకు ప్రభుత్వ నిర్ణయం

**నల్లగొండ :** ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందించింది. అందుకు అనుగుణంగా ఉద్యాన పంటల సాగుకు మార్గదర్శకాలను విడుదల చేసింది. రైతుల ప్రయోజనం కోసం ఈ సారి రెండు నెలల ముందే అధికారులు ఈ ప్రణాళికను రూపొందించారు. ప్రధానంగా కూరగాయల సాగు గణనీయం గా పడిపోతుండటంతో, వీటి విస్తీర్ణాన్ని పెంచేందుకు నిర్ణయించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల సరిహద్దులోని నల్లగొండ, యాదాద్రి జిల్లాల్లో కూరగాయల సాగు పెంచాల్సిన అవసరంపై అధికారులు ఇప్పటికే నివేదిక సిద్ధం చేశారు. ఈ రెండు జిల్లాతో పాటు సూర్యాపేట జిల్లాలో కూడా ఉద్యాన పంటలను పెద్ద సంఖ్యలో ప్రోత్సహించనున్నారు. కేవలం బత్తాయి, నిమ్మ పంటలేగాక ఇతర పంటలను కూడా విస్తరిస్తే రైతులు ఆర్థికంగా లబ్ధి పొందే అవకాశాలు ఉంటాయి. ఈ దిశగా ప్రభుత్వం ఆలోచన చేసి కార్యాచరణకు ఆమోదం తెలిపింది. గతంలో బత్తాయి తోటలు పెద్ద సంఖ్యలో ఉండేవి. రానురానూ తోటలు తగ్గుముఖం పట్టాయి. ఈ నేపథ్యంలో ఉద్యాన పంటల్లో భాగంగా అన్నింటి సాగుకు ప్రోత్సాహకాలు ఇస్తూ రైతులకు ప్రయోజనం చేకూర్చాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది.

## హైడ్రా అంటే కొందరికి కడుపు మంట: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, మే 08: హైడ్రా అంటే కొందరికి కడుపు మంట అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. అందుకే హైడ్రాపై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. హైడ్రా అనేది పేదల ఇళ్లు కూల్చడానికి కాదని.. ఆక్రణదారులను అడ్డుకోవడానికేనని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని బుద్ద భవన్‌లో తొలి హైడ్రా (%న్ణ=ూ%) పోలీస్‌స్టేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. చెరువులను ఆక్రమించిన వారు ఎంత పెద్దవారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎవరేమనుకున్నా కూల్చివేతల విషయంలో మాత్రం హైడ్రా వెనక్కి తగ్గేది లేదని తెలిపారు. వర్షం వస్తే చెన్నై, ముంబై మహానగరాల పరిస్థితి ఏంటో చూస్తున్నామని ఆయన సోదాహరణగా వివరించారు. కాలుష్యంతో ఢిల్లీ విలవిల్లాడుతోంది.. ఈ పరిస్థితికి మానవ తప్పిదాలే కారణమని ఆయన పేర్కొన్నారు. మన పూర్వీకులు ఇచ్చిన చెరువులను కాపాడుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. చెరువులు కనుమరుగైతే మన మనుగడ ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు.

450 ఏళ్ల చరిత్ర ఉన్న హైదరాబాద్‌ను కాపాడుకునేందుకు.. హైడ్రా ఉపయోగపడుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. మంచి పరిపాలన అందించేందుకు గడిచిన 76 ఏళ్లలో.. రాజ్యాంగాన్ని 100 సార్లకుపైగా సవరించుకున్నామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గుర్తు చేశారు.

## మందుపాతర పేలి ముగ్గురు జవాన్ల మృతి

**ములుగు:** మావోయిస్టులు మరోసారి రెచ్చిపోయారు. జవాన్లు కూంబింగ్ చేస్తుండగా మావోలు అమర్చిన మదుపాతర పేలి ముగ్గురు జవాన్లు మృతిచెందారు. ఈ ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. ఈ విషాద ఘటన ములుగు జిల్లాలోని వెంకటాపురం మండలంలో గల వీరభద్రవరం తడపాల గుట్టలపై జరిగింది. అయితే ఈఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వివరాల్లోకి వెళ్తే.. ములుగు జిల్లాలో ఇవాళ (గురువారం) ఉదయం గ్రేహౌండ్స్ జవాన్లు కూంబింగ్ చేస్తున్నారు. ఈ సమయంలో మావోయిస్టులు అమర్చిన ఐఈడీ పేలింది. దీంతో ముగ్గురు గ్రేహౌండ్స్ జవాన్లు మృతిచెందారు. వీరు తెలంగాణ గ్రేహౌండ్స్‌కు చెందిన పోలీసులుగా తెలుస్తోంది. ఈ ఘటనను ములుగు ఎస్పీ ఇంకా ధ్రువీకరించలేదు. నిన్న కూంబింగ్‌కు పోలీసు బలగాలు వెళ్లాయి. ఇవాళ(గురువారం) తెల్లవారుజామున మందుపాతర పేలుడు సంభవించడంతో ఈ ఘటన జరిగింది. కొద్ది రోజుల క్రితమే ఆపరేషన్ కగార్‌తో తమకు సంబంధం లేదని వరంగల్ మల్టీజోన్ -1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపిన విషయం తెలిసిందే.

# హమాలీ యూనియన్ కార్మికులకు టీ షర్ట్స్ పంపిణీ

**- ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**

**రాయపర్తి, మే 8 :**
రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారంరాయపర్తి మండలం మొరిపిరాల గ్రామంలోస్థానిక హమాలీ యూనియన్ కార్మికులకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25 మందికి టీ షర్ట్స్ లను పంపిణీ చేసినఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలీ కార్మికుల కోరిక మేరకుఈ టీ షర్ట్స్ లను వారికి అంద చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, స్థానిక తాజా మాజీ సర్పంచ్ అనిరెడ్డి యాకుబ్ రెడ్డి, గ్రామ పార్టీ



అధ్యక్షులు చేగురి మల్లేష్ పార్టీ ముఖ్య నాయకులు బొమ్మెర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి సభను విజయవంతం చేయాలి

**- కామ్రేడ్ ఓంకార్ శత జయంతి పోస్టర్ ఆవిష్కరణ.. - పేదల పెన్నిధి కామ్రేడ్ ఓంకార్**

**- కామ్రేడ్ ఓంకార్ శత జయంతి సభను విజయవంతం చేయాలి**

**- ఎంసిపిఐ(యు) జిల్లా కమిటీ సభ్యులు గుగులోత్ అరుణ్ నాయక్**

**రాయపర్తి, మే 8 :**
తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ శాసనసభ్యులు అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శతజయంతి సభ పోస్టర్ ను రాయపర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో లో గురువారం ఏం సి.పి ఐ (యు )జిల్లా కమిటీ సభ్యులు అరుణ్ నాయక్ ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లా మచ్చా పూర్ వద్ద ఆసియా ఖండంలో అతి పెద్ద స్మారక స్తూపం మే 12 వ తేదీన సాయంత్రం 4 గం లకు అమరజీవి కామ్రేడ్ ఓంకార్ శతజయంతి ప్రారంభ సభ ను ప్రజలు, ప్రజాతంత్ర వాదులు, మేదావులు, కవులు, కళాకారులు, విద్యార్థి,యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ గురువారం పిలుపునిచ్చారు. వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధుడు పీడిత ప్రజల ప్రియతమ నేత అసెంబ్లీ టైగర్ ఎంసిపిఐ(యు) వ్యవస్థాపక నేత అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ భూస్వామ్య దోపిడీ విధానాలపై అనేక పోరాటాలు చేసిన విప్లవ యో ధుడు ఓంకార్ అని అన్నారు.లక్షలాది ఎకరాల భూములను పంచి పేద ప్రజల



నివాస స్థలాలను నిర్మాణం చేసిన ఏకైక కమ్యూనిస్టు యోధుడు నర్సంపేట నుంచి ఐదుసార్లు ఏకధాటిగా ఎమ్మెల్యేగా గెలుపొందిన పేదల పెన్నిధి ఓంకార్ నేటి తరానికి ఆదర్శప్రాయుడు అన్నారు. మహనీయుడు కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి సభను పీడిత తాడిత ప్రజలు కవులు కళాకారులు మేధావులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ కోటియా నాయక్, గుగులోతు రాములు, గణేష్, వీరన్న నాయక్, కృపాకర్ తదితరుల నాయకులు పాల్గొన్నారు.

# పివైఎల్ ఆధ్వర్యంలో ఘనంగాఅల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి

**- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ కాగర్ వెంటనే ఆపాలి - పివైఎల్ మండలప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి ప్రభాకర్**



**కొత్తగూడ మే 8 :**
బ్రిటిష్ సామ్రాజ్యవాదులను గడగడ లాడించిన మన్యం పోరాట వీరుడు అల్లూరి సీతారామరాజు101వ వర్ధంతి సందర్భంగా కొత్తగూడ మండలం లాడాయిగడ్డ గ్రామంలో ప్రగతిశీల యువజన సంఘం (పి వై ల్) మండల అధ్యక్షుడు ఈసం రామస్వామి అధ్యక్షతన సభ నిర్వహించి క్రొవొత్తుల ప్రదర్శన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ కొత్తగూడ మండలం ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి ప్రభాకర్ (రాయుడు)ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడగడ లాడించి మన్యం ప్రాంతంలో ఆదివాసి గిరిజన పేద ప్రజల విముక్తి కోసం రాజీలేని పోరాటం చేసిన గిరిజన పోరాట యోధుడు కామ్రేడ్ అల్లూరి సీతారామరాజు అని వారు అన్నారు. ఆ పోరాటాల ద్వారానే ఆదివాసి ప్రజలకు అనేక హక్కులను సాధించుకున్నారని వాటిని నేటి పాలకులు బీజేపీ కేంద్ర ప్రభుత్వం గిరిజన రాష్ట్రపతిని నియమిచ్చి ఆమె తోనే విప్లవ సాయుధ పోరాటాల ద్వారా సాధించుకున్న ఆదివాసి గిరిజన హక్కులను తూట్లు పొడుస్తూ నీరు గారుస్తున్నాయని అన్నారు. అందులో భాగంగానే జీవో నెంబర్ 3 ని రద్దు చేశారని. పిసా, 1/70 యాక్ట్ తదితర చట్టాలను లెక్కచేయకుండా ఆదివాసి జీవిస్తున్న ఐదవ, ఆరవ షెడ్యూల్ ప్రాంతాలలో వారికి సంబంధం లేకుండా కేంద్ర బలగాలను దింపి ఆపరేషన్ కగారు పేరుతో అమాయక ఆదివాసి ప్రజలను వారి జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ కపట నీతిని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని వారు అన్నారు. అదే కామ్రేడ్ అల్లూరి సీతారామరాజుకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో భూక్య శంకర్, పసునూరి రాజమల్లు, గట్టి సురేందర్, గుగ్గిళ్ళ వెంకన్న, భూక్య పూర్ణ చందర్, జాల్మ, పిట్టల దేవేందర్, బిచ్చు, రవి, వెంకన్న, రామ్ సింగ్, నరేష్, శ్రీను, రవీందర్, తదితర విద్యార్థి యువకులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం



**స్టేషన్ ఘనపూర్, మే 08 :**
స్టేషన్ ఘనపూర్ మండలం పాంనూర్ గ్రామంలో శ్రీ రుక్మిణి దేవి సత్యభామ పాండురంగనాథ స్వామి కళ్యాణోత్సవం జరిగింది. మూడు రోజుల నుండి ఉత్సవాలు జరుగుతున్నాయి .6వ తేదిన రాత్రి 8 గంటలకు తోళ్ళక్కం ప్రారంభించారు. 7వ తేది దశమి నాడు ఉదయం 9 గంటలకు ప్రభంద సేవాకాలం, తీర్థప్రసాద గోష్ఠి జరిగింది.8వ తేదిన ఏకాదశి ఉదయం 9 గంటలకు ఉత్సవ మూర్తుల ఎదురుకోళ్ళు, మధ్యాహ్నం 12 గంటలకు రుక్మిణి సత్యభామ పాండు రంగనాథస్వామి వారి కళ్యాణోత్సవం జరిగింది. సాయంత్రం 6 గంటలకు గ్రామ వీధుల్లో ఉత్సవ మూర్తులకు ముత్యాల పల్లకిలో ఊరేగింపు జరుగుతుంది. ఈ కళ్యాణ వేడుకలు పురోహితులు ఆరుట్ల సింగాచార్యులు, శేషాచార్యుల చేతుల మీదుగాఅంగరంగ వైభవంగా జరిగాయి. శ్రీ పాండు రంగనాథస్వామి ఆలయ చైర్మన్ బత్తిని రవి, వైస్ చైర్మన్ సముద్రాల సారంగం,ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి బుచ్చయ్య,కార్యదర్శి గట్టు బాబు,కోశాధికారి గట్టు యాదగిరి ఆధ్వర్యంలో కళ్యాణ వేడుకలు ఘనంగా జరిగాయి.శ్రీ పాండురంగనాథస్వామి రుక్మిణి సత్యభామ కళ్యాణానికి పట్టు వస్త్రాలు, పుస్తెమట్టెలు భక్తులు అందజేశారు.అంగరంగ వైభవంగా జరిగిన ఈ కళ్యాణ వేడుకలలో చిన్నారులు నృత్యంతో భక్తులను అలరించారు.శ్రీ రుక్మిణి సత్యభామ పాండురంగనాథస్వామి కళ్యాణాన్ని చూడడానికి వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.కళ్యాణ వేడుకల అనంతరం వెంకటకృష్ణారెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారులు అన్నదానం చేశారు. ఈ కళ్యాణ మహోత్సవంలో ఇనుగాల యుగేందర్ రెడ్డి, మాదిరెడ్డి కరుణాకర్ రెడ్డి, తాళ్ళపల్లి బాబు, గట్టు నవీన్, బత్తిని బుచ్చయ్య,బత్తిని శ్రీనివాస్, భాషబోయిన సర్దార్, వంగ సారయ్య, బత్తిని రమేష్, బండ రాజేందర్, మేర వెంకటయ్య, కోతి వేణు, ఎలేందర్ రెడ్డి, కేశోజు భద్రయ్య, బత్తిని నర్సయ్య, శ్రీధర్,హనుమాన్ భక్తులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భూభారతి కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**వర్ధన్నపేట,మే 8 :**
వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో జరిగిన భూభారతి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు. రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. సదా బైనామా , పెండింగ్ లో ఉన్న భూములు పట్టాదారు పాస్ పుస్తకాలు రాకుండా ఇబ్బంది పడుతున్న రైతులకు అండగా ఉంటామని నాయకులు అన్నారు. దరఖాస్తుదారులకు ఈనెల 20 వరకు గడువు ఉంటుంది. ప్రజలు ఎవరు ఆందోళన పడవద్దు మండల ఎమ్మార్వో కార్యాలయంలో దరఖాస్తు చేసుకునే విధంగా ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, ఇందిరమ్మ కమిటీ నెంబర్ గద్దం సమ్మయ్య, గుంటి కుమారస్వామి, రైతులు తదితరులు పాల్గొన్నారు.